MOVIE TIME

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

03.10.2024
గురువారం | మెదక్
www.prajaswaramdaily.com



# రజినీ 'వెట్టైయాన్' ట్రైలర్ అదుర్స్




## అమితాబ్, రానా మరింత స్పెషల్..

సూపర్ స్టార్ రజినీకాంత్ లేటేస్ట్ చిత్రం 'వెట్టైయాన్. ది హంటర్'. జైభీమ్ డైరెక్టర్ టీజీ జ్ఞానవేల్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, టీజర్ ఆకట్టుకున్నాయి. అలాగే ఇటీవలే విడుదలైన 'మనసియాలో' సాంగ్ యూట్యూబ్‌లో సెన్సేషన్ సృష్టిస్తుంది. ఇప్పటివరకు ఈ సాంగ్ సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. ఇందులోని స్టెప్స్, రజినీ, మంజు వారియర్ లుక్స్ తలైవా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. జైలర్ సూపర్ హిట్ తర్వాత రజినీ నటిస్తోన్న ఈ మూవీ పై ఇప్పటికే ఓ రేంజ్ హైప్ నెలకొంది. అలాగే ఈ చిత్రంలో అమితాబ్ కీలకపాత్రలో నటిస్తుండడంతో ఈ మూవీని ఎప్పుడెప్పుడూ చూద్దామా అని ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు మూవీ లవర్స్. తాజాగా వేట్టైయాన్ ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. కాసేపటి క్రితం విడుదలైన ట్రైలర్ ఆద్యంత ఆకట్టుకుంటుంది. ఈ చిత్రంలో రజినీ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, రానా దగ్గుబాటి కీలకపాత్రలు పోషిస్తున్నారు. వీరి ముగ్గురి మధ్య రాబోయే సీన్స్ కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాను అక్టోబర్ 10 థియేటర్లలో విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించాడు.



## వివాదంలో యానిమల్
# హీరోయిన్ తృప్తి దిమ్రి

యానిమల్ సినిమాతో స్టార్ డమ్ సొంతం చేసుకున్న హీరోయిన్ తృప్తి దిమ్రి వివాదంలో చిక్కుకున్నారు. జైపూర్‌కు చెందిన మహిళా వ్యాపారవేత్తలు ఎఫ్ఐసీసీఎఫ్ఎల్ఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈవెంట్‌కు వస్తానని తృప్తి రూ.5.5 లక్షలు తీసుకున్నారని సమాచారం. నిన్న ఈవెంట్‌కు ఆమె రాకపోవడంతో మోసం చేశారంటూ నిర్వాహకులు ఆమె ఫొటోపై పెయింట్ వేసి నిరసన తెలిపారు. ఆమె సినిమాలను బ్యాన్ చేస్తామని, లీగల్ యాక్షన్ తీసుకుంటా మని హెచ్చరించారు. ఈ విషయంలో తృప్తి దిమ్రిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని, కార్యక్రమానికి రాను అని ఎటువంటి సమాచారం ఇవ్వలేదన్నారు. జైపూర్ లో తృప్తి నటించే సినిమాలను బ్యాన్ చేస్తామని, తామందరినీ మోసం చేసిందంటూ ఆ వ్యాపారవేత్త మండిపడ్డారు. ప్రస్తుతం ఆమె చెప్పిన విషయాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. దీనిపై తృప్తి దిమ్రి ఎలా స్పందిస్తుందో చూడాలి.

## నాని హిట్ 3లో
# కేజీఎఫ్ హీరోయిన్



సరిపోదా శనివారం హిట్‌తో జోష్ మీదున్న నాని ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి హిట్ 3. శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే నాని పాత్రకు సంబంధించిన స్నీక్ పీక్ గ్లింప్స్ షేర్ చేయగా.. మంచు పర్వతాల మధ్య కారుతో దూసుకుపోతున్న హిట్ ఆఫీసర్‌ని ఇద్దరు పోలీస్ ఆఫీసర్లు ఛేజ్ చేస్తున్న సన్నివేశాలతో సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. కాగా ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో ఎవరు కనిపించబోతున్నారనేది ఓ వార్త తెరపైకి వచ్చింది. తాజా టాక్ ప్రకారం కేజీఎఫ్ హీరోయిన్ శ్రీనిధి శెట్టి ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో ఫైనల్ అయినట్టు ఇన్‌సైడ్ టాక్. దీనిపై అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని తెలుస్తోంది. శ్రీనిధి శెట్టి ప్రస్తుతం సిద్దు జొన్నలగడ్డతో తెలుసు కదా సినిమాలో నటిస్తోంది. ఇదే నిజమైతే నాని సినిమా ఈ భామకు తెలుగులో రెండో ప్రాజెక్ట్ కానుంది. అర్జున్ సర్కార్ డ్యూటీలో ఆన్ డ్యూటీలో ఉండగా.. ప్రస్తుతం హిట్ 3 షూటింగ్ వైజాగ్‌లో కొనసాగుతోంది. ఈ చిత్రాన్ని వాల్‌పోస్టర్ సినిమా, నాని హోం బ్యానర్ యునానిమస్ ప్రొడక్షన్స్‌పై ప్రశాంతి త్రిపురనేని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన లుక్‌లో అర్జున్ సర్కార్ సిగార్ తాగుతూ, రక్తపు చేతులతో కారు నడుపుతూ, మరోవైపు గొడ్డలితో స్టైలిష్‌గా కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని 2025 మే 1న గ్రాండ్‌గా విడుదల కానుంది.

## విజయ్ 69 టీంలోకి
# మమితా బైజు



కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ తాజాగా నటిస్తున్న చిత్రం దళపతి 69. ఈ మూవీని హెచ్ వినోథ్ డెరెక్ట్ చేస్తున్నారు. ఇప్పటికే విజయ్‌తో పూజా హెగ్డే రొమాన్స్ చేయబోతుందని తెలియజేస్తూ అప్‌డేట్ కూడా షేర్ చేశారు. మరోవైపు ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ముందుగా వచ్చిన వార్తలే నిజమయ్యాయి. ఈ చిత్రంలో ప్రేమలు ఫేం మమితా బైజు కీలక పాత్రలో నటిస్తోంది. మేకర్స్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఇంకా టైటిల్ ఖరారు కానీ ఈ చిత్రం 2025 అక్టోబర్‌లో తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీకి మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. విజయ్ పొలిటికల్ ఎంట్రీ నేపథ్యంలో..ఇక రాజకీయాలపై ఫోకస్ పెట్టబోతున్నాడని తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చిత్రం దళపతి కెరీర్‌లో చివరిది కాబోతుంది. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ మూవీ కాప్ డ్రామా నేపథ్యంలో ఉండబోతుందని టాక్ జోరుగా నడుస్తోంది. ఈ చిత్రంలో మరోసారి విజయ్ పోలీసాఫీసర్‌గా కనిపించబోతున్నాడని వార్తలు వస్తుండగా.. దీనిపై మేకర్స్

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999